## దేవాలయ నిర్మాణాల్లో ధ్వజ స్తంభానికే

# విశేష ప్రాముఖ్యత

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి03(ప్రజాజ్యోతి):** దేవాలయాల్లో ఎన్ని దేవతామూర్తులను ప్రతిష్టించిన ధ్వజస్తంభం లేకపోతే దానికి ప్రాముఖ్యత ఉండదని శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి తెలిపారు.సోమవారం సూర్యాపేట






జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 4 మార్చి 2025 www.prajajyothinews.com పేజీలు :10


## చివరి ఆయకట్టు వరకు..

# సాగునీరు అందేలా చర్యలు




- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి
- రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి
- ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు
- రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి
- యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

యాదాద్రి భువనగిరి, మార్చ్ 03(ప్రజాజ్యోతి)

చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను వివరాలు4లో..

## పట్టపగలు దొంగల బీభత్సం...

### - మూడిళ్లలో చోరీ బంగారు,వెండి నగలు, నగదు అపహరణ

**హాలియా,మార్చి3(ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా హాలియా పట్టణంలో సోమవారం పట్ట పగలు దొంగలు బీభత్సం సృష్టించారు.సాయి ప్రతాప్ నగర్ లోని మూడు ఇండ్లలో దొంగలు పడి బంగారు వెండి ఆభరణాలు నగదును చోరీ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో వీరయ్య నగర్ లో నివాసముంటున్న రిటైర్డ్ వెటర్నరీ ఉద్యోగి తుమ్మరు కోటి రామలింగయ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 47.5 గ్రాముల బంగారు గొలుసు,ఉంగరాలను అపహరించక పోయారు.అదే ఇంటి పైన ఉన్న శాగం వెంకటేశ్వర రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో 15 తులాల వెండి పట్టాలను రూ 10వేల నగదును అపరహరించారు.ఇంటి పక్కన ఉన్న అలుగుబెల్లి ఇంద్ర



వివరాలు3లో..

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు

# తీవ్ర అన్యాయం

వివరాలు2లో..



# గురుకుల విద్యార్థినీల ప్రతిభకు నగదు ప్రోత్సాహ బహుమతి



**మఠంపల్లి మార్చి 3 ప్రజా జ్యోతి**మఠంపల్లి గురుకుల పాఠశాల పదో తరగతి చదువుతున్న విద్యార్థినీకు మార్చి నెలలో జరిగే వార్షిక పరీక్షలలో సాధించిన అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థినికి ప్రోత్సాహం కింద 5000 రూపాయల నగదు బహుమతిని యం.ప్రభాకర్ ప్రకటించారు.దీనికి సంబంధించిన చెక్కును పిండిప్రోలు రామచంద్రయ్య సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కి అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు .ప్రీండిపోలు రామచంద్రయ్య బహుమతి ప్రకటించిన ప్రభాకర్ ను అభినందించాడు.

# ప్రజా సేవే లక్ష్యంగా మారియా ఆశ ఫౌండేషన్.



**నాగారం మార్చి 03 ప్రజా జ్యోతి.** ప్రజా సేవే లక్ష్యంగా మరియా ఆశా ఫౌండేషన్ స్థాపించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు పేరాల ప్రవీణ్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పేరాల సునీత శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో పదిహేను మంది డప్పు కళాకారులకు పదివేల విలువచేసే డప్పులను మరియా ఆశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేసి గ్రామంలో సేవలందించి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన పేరాల మరియ ంమ్మ జ్ఞాపకార్థంగా మరియా ఆశ ఫౌండేషన్ స్థాపించినట్లు ఆయన తెలిపారు. ప్రజాసేవే ఊపిరిగా జీవించిన ఆమె ఆశయ సాధన కోసమే ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ప్రజాసేవ చేసేందుకు మరియా ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుముందు అనేక సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరాల ఈశ్వర్ రాష్ట్ర కోశాధికారి పేరాల వీరేష్ మరియు డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల అవకతగలపై విచారణ



**మఠంపల్లి మార్చి 3 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చెన్నాయి పాలెం మరియు క్రింది తండ గ్రామపంచాయతీ పరిధిలో ఓట్ల అవకతవకలపై రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో క్రింది తండ గ్రామపంచాయతీలో డోర్ టు డోర్ సర్వే చేశారు.ఈ సర్వే ను ఉన్నతాధికారులకు సమర్పిస్తున్నట్లు డిపిఓ నారాయణ రెడ్డి తెలిపారు.ఈ సర్వేలో ఎంపీడీవో జగదీష్ కుమార్,సెక్రెటరీ నాగరాజు,జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయం అధికారులు,గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పాతికేళ్ళ తర్వాత కలుసుకున్న పాత మిత్రులు..!

## యాద్గార్పల్లి హైస్కూల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..!!









**మిర్యాలగూడ, మార్చి 03,( ప్రజాజ్యోతి )** : ఓనమాలు నేర్చుకున్న దగ్గర నుండి పదవ తరగతి వరకు వారంతా కలిసి చదువుకున్న మిత్రులు.... పై చదువులు... జీవనోపాధి అంటూ ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.... తమ అనుబంధాన్ని గుర్తు చేసుకునేందుకు తిరిగి పాతిక సంవత్సరాలు తర్వాత తాము చదువుకున్న పాఠశాలలోనే కలుసుకున్నారు.,.. ఆ పాత మధుర జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు... తమకు విద్యా బోధన చేసిన గురువులను ఘనంగా సన్మాని ంచారు... ఆనందోత్సవాల మధ్య పాతికేళ్ళు వెనక్కి వెళ్లి.... ఆనాటి రోజులను గుర్తు చేసుకుని ఆనందపారవశ్యంలో మునిగితేలారు... ఈ అహ్లాదకర దృశ్యం సోమవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్పల్లి హైస్కూల్లో కనిపించి, కనువిందు చేసింది. 1999 -2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థినీ,విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. సుదూర ప్రాంతాలలో స్థిరపడిన వారంతా ఒకే చోట ఏకమై తమ పాత జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బిక్షపతి, నాగార్జున రెడ్డి, కవిత,సుహాసిని లను ఘనంగా సన్మానించారు. ఆటపాటలతో, విందు భోజనాలతో ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రంమం లో విద్యార్థిని విద్యార్థులుపిచ్చమ్మ,పద్మ,వాని,స ంధ్య,ప్రణీత, సోములమ్మ,శ్రీదేవి, మట్టయ్య,టీ. సైదులు, ఎం సైదులు,నక్కప్రసాద్, రవి,నాగేందర్,ప్రభాకర్,నాగయ్య,మహేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ బసవ లింగేశ్వర స్వామి రథోత్సవం

- భక్తి శ్రద్ధలతో స్వామీవారికి మొక్కులు సమర్పణ
- ఆకట్టుకున్నా కళాకారుల నృత్యాలు







**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 03 (ప్రజాజ్యోతి)**మున్సిపాలిటీకి చెందిన ప్రసిద్ధ దేవాలయం శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ బసవ లింగేశ్వర స్వామి వారి బ్రహ్మో త్సవాలలో భాగంగా సోమవారం రోజున ముక్తపూర్లో రథోత్సవం కనుల పండువ గా ప్రధాన పురవీధుల్లో ఊరేగింపు సాగింది. అలాగే కళాకారుల నృత్యాల తో కోలాహలం నడుమ భక్తి శ్రద్ధలతో స్వామీవారికి భక్తులు టెంకాయల తో మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఏనుగు మహిపల్ రెడ్డి ధర్మకర్తలు వనం లక్ష్మణ్ కర్నాటి పురుషోత్తం సిద్దగోని మహేష్ నోముల యాదిరెడ్డి మైసగోని మహేష్ కొండమడుగు చంద్రయ్య కప్పల ప్రేమ్ కుమార్ జింకల జయసూర్య గాజుల కళావతి ఒంటెద్దు యాదయ్య కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి చేయూత...



**హాలియా,మార్చి3(ప్రజాజ్యోతి)** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల హాలియా జిల్లా పరిషత్ ప్రథమ ప్రధానోపాధ్యాయులు ముడుంబై రామానుజచార్యులు 75వ జన్మదిన పురస్కరించుకొని స్థానిక ఉన్నత పాఠశాలలో ఎం ఆర్ సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థి డిప్యూటీ కలెక్టర్ వాడాల రాములు ఆర్థిక సహకారంతో హాలియా ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించే తల్లిదండ్రులు లేని 30 మంది విద్యార్థినీ విద్యార్థులకు నూతనవస్త్రాలు బహుకరించారు. అదేవిధంగా 2024- 25 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి,ఉపాధ్యాయులు షేక్. జలీల్,షేక్.షరీఫ్,శ్రీదేవి,నక్కశేఖర్, వాడాల వెంకటయ్య,రవీంద్ర చారి ఖాజా మొనుద్దీన్,గంజి శ్రీను,లవ కుమార్,అక్కయ్య బాబు, వెంకటయ్య పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామీణ కళల పరిరక్షణ సేవ సమితి కమిటీ ఎన్నిక

## - నూతన అధ్యక్షుడు గా గ్యార కృష్ణ



**చౌటుప్పల్, మార్చి 3 ( ప్రజా జ్యోతి ) :** గ్రామీణ కళల పరిరక్షణ సేవ సమితి సమావేశం సోమవారం చౌటుప్పల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గ్రామీ ణ కళల పరిరక్షణ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి సైదులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామీణ కళల పరిరక్షణ సేవ సమితి నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా గ్యార కృష్ణ,ఉపాధ్య క్షు డుగా పాశం రామ రాజు,ప్రధాన కార్యదర్శిగా బడుగు బాలరాజు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముప్పిడి సైదులు గౌడ్ మాట్లాడు తూ..ఈ నెల 6న నూతన కార్యవర్గం ప్రమా ణ స్వీకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామీణ కళల పరిరక్షణ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడి తల్లి మృతు దేహానికి పబ్బు రాజు గౌడ్ నివాళులు



**చౌటుప్పల్ మార్చి 3 ( ప్రజా జ్యోతి )** మండలంలోని నెలపట్ల గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొండెం రాములు తల్లి కొండెం వెంకటమ్మ ఆదివారం అనారోగ్యం తో మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేన రెడ్డి సోమవారం నేలపట్ల కు వెళ్లి కొండెం రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కొండెం వెంకటమ్మ మృతు దేహానికి పూలమాలు వేసిన నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకుడు బత్తుల విప్లవ్ కుమార్,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్య గౌడ్ , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, సీనియర్ నాయకులు పాలమాకుల యాదయ్య, తడక వెంకటేశం, సందగళ్ళ సతీష్ గౌడ్, తోర్పునూరి రవి గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహా , గుండు నరసింహా, పాలమకుల నర్సింగ్, గుండు దేవేందర్, బ్రాహ్మడ్ల పల్లి రాజు, పబ్బతి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలు దొంగల బీభత్సం...

**- మూడిళ్లలో చోరీ బంగారు,వెండి నగలు, నగదు అపహరణ**



**హాలియా,మార్చి3(ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా హాలియా పట్టణంలో సోమవారం పట్ట పగలు దొంగలు బీభత్సం సృష్టించారు.సాయి ప్రతాప్ నగర్ లోని మూడు ఇండ్లలో దొంగలు పడి బంగారు వెండి ఆభరణాలు నగదును చోరీ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో వీరయ్య నగర్ లో నివాసముంటున్న రిటైర్డ్ వెటర్నరీ ఉద్యోగి తుమ్మరు కోటి రామలింగయ్య ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 47.5 గ్రాముల బంగారు గొలుసు,ఉంగరాలను అపహరించక పోయారు.అదే ఇంటి పైన ఉన్న శాగం వెంకటేశ్వర రెడ్డి అనే వ్యక్తి ఇంట్లో 15 తులాల వెండి పట్టాలను రూ 10వేల నగదును అపరహరించారు.ఇంటి పక్కన ఉన్న అలుగుబెల్లి ఇంద్రారెడ్డి అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చోరీ కోసం విఫల యత్నం చేశారు.బాధితులు పోలీస్ లకు సమాచారం అందించడంతో వెంటనే హాలియా ఎస్ఐ దేవిరెడ్డి సతీష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్నారు. నల్గొండ నుంచి క్లూస్ టీంను రంగంలోకి దించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ దేవిరెడ్డి సతీష్ రెడ్డి తెలిపారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బాధిత మహిళలుకు తక్షణ సహాయక చర్యలు

# భరోసా కన్వర్జెన్ మీటింగ్

**లైంగిక వేదింపులకు గురైన బాధిత మహిళలకు అండగా ఉంటూ.**

**బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై హింసను అరికట్టడంలో.**

**లీగల్,మెడికల్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సంబంధిత అధికారులతో..**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**




**నల్గొండ మార్చ్ 3 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయం నందు లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు తీసుకోవాల్సిన తక్షణ సహాయక చర్యలపై లీగల్,మెడికల్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో భరోసా కన్వర్జెన్ మీటింగ్"ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కులకర్ణి ,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డిఎల్ఎస్ఎ చైర్‌పర్సన్ సీనియర్ సివిల్ జడ్జ్ దీప్తి హాజయ్యారు.ఈ కార్యక్రమం మహిళల భద్రత, పిల్లల రక్షణ, మరియు బాధితులకు న్యాయ పరిరక్షణ అందించడంలో సంబంధిత విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కేంద్రం ద్వారా లైంగిక వేధింపులు, గృహహింస, మరియు బాలలపై హింసకు గురైన బాధితులకు న్యాయ, వైద్య, మరియు మానసిక మద్దతు అందించబడుతుంది. మహిళలపై జరిగే నేరాలను నివారించడంలో భరోసా కేంద్రం చేసిన కృషి, ప్రస్తుతం అందిస్తున్న సేవల సమీక్ష, మరియు రాబోయే రోజుల కార్యాచరణ ప్రణాళికలను సమీక్షించారు.బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై హింసను అరికట్టడంలో తీసుకోవాల్సిన చర్యలు, మరియు బాలలతో సంబంధం కలిగిన కేసులపై దృష్టి సారించడం. అన్ని శాఖ మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం. ప్రతి బాధితులకి తక్షణ సేవలు అందేలా కృషి చేయడంపై చర్చించారు. బాధితులకు సత్వర న్యాయం అందించడం శారీరక, మానసిక, మరియు న్యాయ సేవలు సమగ్రంగా అందించడం అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం కల్పించడం. కేసుల విచారణ వేగవంతం చేయడం. బాధితుల పునరావాసం కోసం ప్రత్యేక శ్రద్ధ. భరోసా సేవలను గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించడం. ఈ మీటింగ్ ద్వారా విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరచి బాధితుల జీవన ప్రమాణాలను పెంచడంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ మౌనిక, డి ఎం హెచ్ ఓ హరికృష్ణ , సిడబ్ల్యుసి చెర్మెన్ కృష్ణ, జేజేబి బోర్డు మెంబర్ మోహన్ రావు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ హరిత, శ్రీధర్ డీఎస్పీ ఉమెన్ సేఫ్టీ వింగ్, చైల్డ్ ప్రొటెక్షన్ గణేష్, భరోసా ఎస్సై అంజలి, భరోసా కోఆర్డినేటర్ నలిని మరియు ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# నేటి నుంచి చండూరులో శ్రీపార్వతి పరమేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు



**చండూరు మార్చి 3(ప్రజా జ్యోతి):** చండూరులోని మార్కండేశ్వర స్వామి దేవాలయంలో పరమేశ్వరుల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ ధీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇందులో భా గంగా మంగళవారం రాత్రి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరగనుం ది. స్వామి అమ్మవార్ల పట్టు వస్త్రాలను ఉదయం 50 జతల ఎద్దుల శకటం(ఎడ్ల బండి) మీద అమర్చిన మగ్గంపైన తయారు చేయనున్నారు. ఈ సందర్భంగా చ ండూరు పురవీధుల్లో ఊరేగింపు జరుగుతుంది. 6న గాయత్రి యజ్ఞం, 7న వివ ా న రథోత్సవం, 8న అగ్నిగుండాలు, 9న శ్రీ భూ,నీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంతో ఉత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలకు కా వ లసిన ఏర్పట్లన్నీ పూర్తయ్యాయని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అ న్ని సదుపాయాలు కల్పిస్తున్నామని దేవాలయ చైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు. భక ్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా జనసేన నాయకుని జన్మదిన వేడుకలు



**సూర్యాపేట మార్చి3(ప్రజా జ్యోతి)** సూర్యాపేట పట్టణంలో జనసేన యువ నాయకుడు లింగరాజు యాదవ్ జన్మదిన వేడుకలు తన తోటి మిత్రులతో ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా తన తోటి మిత్రులు మాట్లాడుతూ జనసేన పార్టీలో ప్రజలకు సేవ చేయుటకు ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజలతో మమేకం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెంచు భద్రి గౌడ్,వత్సవాయి రవి గౌడ్,ఏడు కొండలు,నాగరాజు యాదవ్,పవన్,డ్యాన్స్ మాస్టర్ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**



**సూర్యాపేట కలెక్టరేట్,మార్చి 03(ప్రజాజ్యోతి):**రానున్న 10 రోజులు పంటలకు సాగునీరు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.సోమవారం హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి పంటలకు సమృద్ధిగా సాగునీరు,నిరంతర విద్యుత్ సరఫరా, సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు పరిశీలన, సింగల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కలక్టర్ సమావేశ మందిరం నుండి పాల్గొనా న్నరు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వ్యవసాయ ,విద్యుత్తు, ఇరిగేషన్,ఉద్యాన, శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ తేజస్ వేసవిలో పంటలు ఎండిపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వేసవి కాలంలో పంటలకు నీటి సరఫరా,విద్యుత్ సరఫరా,సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు పరిశీలన చర్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టే ముఖ్యమైన అంశాలపై అధికారులకు సూచించారు.రైతులకు అవసరమైన సహాయాన్ని అందించా లని,ముఖ్యంగా నీటి నిర్వహణ,మోటార్లకు నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎండకాలంలో పంటలను రక్షించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.నిరంతర విద్యుత్ సరఫరా కోరకు తీసుకుంటున్న చర్యలను ఆడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ సిఈ రమేష్ ఓ,విద్యుత్ శాఖ ఎస్ ఈ ఫ్రాక్లిన్,వ్యవసాయ అధికారి శ్రీధర్ రేడ్డి,ఇరిగేషన్ ఈఈలు,ఉద్యాన అధికారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణాల్లో ధ్వజ స్తంభానికే విశేష ప్రాముఖ్యత





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి03(ప్రజాజ్యోతి):** దేవాలయాల్లో ఎన్ని దేవతామూర్తులను ప్రతిష్టించిన ధ్వజస్తంభం లేకపోతే దానికి ప్రాముఖ్యత ఉండదని శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి తెలిపారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో నూతన జీవద్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తులనుదేశించి అనుగ్రహా భాషణ ము చేశారు.మనం ఒక్కరమే భగవాన్ నామ స్మరణ ఏకమే కాకుండా పదిమందితో నామస్మరణ చేయించిన రోజునే హిందూ ధర్మాన్ని కాపాడుకోగలుగుతామని తెలిపారు.భగవంతుడు తన శక్తినంత ధ్వజంలో లీనం చేస్తాడని అందుకే ధ్వజస్తంబాన్ని పూజించన తరువాతనే భగవంతుని దర్శించుకోవాలన్నారు.భగవంతుడు మానవ రూపంలో అవతరించిన మొదటి అవతారం వరాహ అవతారం అని,వరాహుడు భూమి నుంచి చీల్చుకొని వచ్చినందున ధ్వజస్తంభమును భూమిలో నిలబెడతామన్నారు.నరసింహస్వామి తన భక్తునికి స్తంభాన్ని చీల్చుకొని వచ్చి దర్శనమిచ్చాడని అందుకే ధ్వజస్తంభం విష్ణుమూర్తితో సమానమన్నారు.రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున ఉదయం 10 గంటల ఐదు నిమిషవ ులకు స్వామి యంత్ర ప్రతిష్ట నిర్వహించారు. వేద పండితులు ఇరువ ంటి శివరామకృష్ణ శర్మ పునర ప్రతిష్ట సందర్భంగా బింబస్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాంన పూజలు కళాన్యాసం, కళా హెూమం, దృష్టి దేని దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహాధాశిర్వచనం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు శాంతి కళ్యాణ ము నిర్వహించారు. పూజా కార్యక్రమంలో ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున పలు గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి ధ్వజస్తంభన ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పరిపాలిత దేవాలయాల ధర్మాధికారి ఎంఎల్ఆర్ గుప్తా , స్వామి జిపిఎ మాజీ పోలీసు అధికారి పానుగంటి చంద్రమౌళి,దేవాల యం అధ్యక్ష కార్యదర్శు లు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ తో పాటు కమిటీ సభ్యులు, భక్తులు,పుర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చివరి ఆయకట్టు వరకు ..

# సాగు నీరు అందెలా పటిష్ట చర్యలు

**రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి**

**ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు**

**రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్ధవంతంగా వినియోగించాలి**

**యాసంగి సాగు నీటి సరఫరా , గురుకులాల సందర్శన పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**



**యాదాద్రి భువనగిరి, మార్చ్ 03(ప్రజాజ్యోతి)**చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.సోమవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పంట పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్ధవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితులలో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సిఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎలక్ట్రిసిటీ, వ్యవసాయ, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి**

**ప్రజా సమస్యలపై మార్చి నిరంత ఉద్యమాలు ఉధృతం చేస్తాం**

**వామపక్షాలతో కలిసి బలమైన ఉద్యమాలు నిర్మిస్తాం**

**ఎస్ ఎల్ బి సి కార్మికుల ప్రమాదానికి గత ప్రభుత్వమే కారణం**

**సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 03(ప్రజాజ్యోతి):**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో రైతు,కార్మిక,వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపిందన్నారు.ప్రధానంగా దళితులు, బలహీన వర్గాలు, విద్య,వైద్యం రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించలేదన్నా రు.కేంద్ర బడ్జెట్ లో రైల్వే కోచ్ లకు నిధులుకేటాయించలేదన్నారు.బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు.రైతులకు పదివేల కోట్లు,ఎరువులకు 11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీకి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు.నిరుద్యోగ యువతకు బడ్జెట్ లో మొండి చేయి చూపారని అన్నారు.తక్షణమే బిజెపి ప్రభుత్వం బడ్జెట్ ను పునర్సమీక్షించాలని డిమాండ్ చేశారు .రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అనుగుణం గా బడ్జెట్ కేటాయించాలని కోరారు.రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాలను సక్రమంగాకొనసాగించాలన్నారు.మార్చి నెల మొత్తం ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహించాలని కోరారు.ఎస్ఎల్ బి సి కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు.ఇతర రాష్ట్రాల నుండి బతుకుతెరువు కోసం వచ్చి వారుఇలా ప్రమాదాలకు గురికావడంబాధాకరమన్నారు.దీనికి కారణం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే అని అన్నారు.ఈ ప్రభుత్వం కూడా సరైన జాగ్రత్తలు పాటించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది అన్నారు.ఈ ఘటనపై నిపుణులతో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.వామపక్ష పార్టీలతో కలిసి ప్రజా సమస్యలపై పని చేస్తామన్నారు.వామపక్షాలు,సామాజిక సంఘాలను కలుపుకొని రాష్ట్రంలో బలమైన ప్రజా ఉద్యమాలను రూపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు.**రైతాంగ సమస్యలు పరిష్కరించాలి.** జూలకంటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రైతు పండించిన సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అన్నారు.రైతు భరోసా రైతులందరికీ అందించాలని కోరారు.తుంగతుర్తి,సూర్యాపేట,కోదాడ నియోజకవర్గాలలో ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎండిపోయిన వరిపంటకు ఎక్కరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు.మిర్చి పంటకు కింటాకు 25 వేల రూపాయలు ధర ఇవ్వాల్సి ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా కింటాకు 12 వేల రూపాయలు మాత్రమే ధర వస్తుందన్నారు.మిర్చి రైతులకు కనీసం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.**6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు.ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు.ఉచిత బస్సు మినహా ఏ పథకం సక్రమంగా అమలు కావడం లేదన్నారు.రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే రేషన్ కార్డులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పదే పదే ఆలస్యం చేస్తుందని ఆరోపించారు.వృద్ధులు వితంతులు వికలాంగులు ఒంటరి మహిళలకు పెంచుతామన్న పింఛన్లు నేటికీ పెంచలేదన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం

